ప్రజాశక్తి
గురువారం 8 ఆగస్టు 2024
శ్రీకాకుళం



నేడు ఎస్ఎంసి ఎన్నికలు

ప్రజాశక్తి - టెక్కలి

రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల్లో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలు గురువారం నిర్వహించనున్నారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం ఆరంభంలోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఈనెల ఒకటో తేదీన నోటిఫికేషన్ జారీ కాగా, ఎనిమిదో తేదీన ఎన్నికలు నిర్వహించి స్కూల్ మేనేజ్‌మెంట్ నూతన కార్యవర్గాన్ని ఎన్నికోవాలని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల్లో నూతన కమిటీకి చైర్మన్, వైస్ చైర్మన్‌ను ఎన్నుకోనున్నారు. ఇందులో భాగంగా గ్రామాల్లో ఇరు పార్టీల నాయకులు తమ అనుయాయులను పోటీలో నిలబెట్టేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు ఉపాధ్యాయులు అవసరమైన ఏర్పాట్లు చేశారు.

చేనేతకు ప్రత్యేక గుర్తింపు

- సిక్కోలు బ్రాండ్‌ను నిలబెట్టాలి
- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్, పొందూరు

దేశంలో వ్యవసాయ రంగం తర్వాత అతి పెద్దది చేనేత రంగమని, అటువంటి రంగాన్ని మరింత అభివృద్ధి చేయాల్సి ఉందని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అభిప్రాయపడ్డారు. చేనేత, జౌళిశాఖ, సిక్కోలు వీవర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ ఆధ్వర్యాన జాతీయ చేనేత దినోత్సవాన్ని శ్రీకాకుళం నగరంలోని బాపూజీ కళామందిర్‌లో బుధవారం నిర్వహించారు. ముందుగా మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి బాపూజీ కళామందిర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బాపూజీ కళామందిర్ ఆవరణలో చేనేత ఉత్పత్తుల ఎగ్జిబిషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్‌లో డిమాండ్ ఉంటే భావితరాలు చేనేత వస్త్రాలు వాడేందుకు ముందుకు వస్తారన్నారు. చేనేత వస్త్రాలు వినియోగించి చేనేతను ప్రోత్సహించాలన్నారు. గతంలో పొందూరు ఖాదీకి అవార్డు దక్కిందన్నారు. జిల్లాలో చేనేత ఉత్పత్తులు జిల్లాలోనే కాకుండా పలు ప్రాంతాల్లో ఎగ్జిబిషన్స్ నిర్వహించాలన్నారు. చేనేత కార్మికులకు ముద్ర రుణాలు అందజేస్తున్నామని, అందులో భాగంగా వంద రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేసినట్లు తెలిపారు. చేనేత కార్మికులకు ప్రభుత్వం తరుపున ఎటువంటి సహాయం కావాలన్నా చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. చేనేత, జౌళిశాఖ సహాయ సంచాలకులు సాయిప్రసాద్ మాట్లాడుతూ ఎడిఎన్‌హెచ్‌డిసి ద్వారా రానున్న 15 రోజుల్లో నేత బజారు షాపింగ్ కాంప్లెక్స్‌లో 15 శాతం రాయితీతో నూలు పొందవచ్చని తెలిపారు. మిల్లు రంగానికి పోటీగా చేనేత రంగాన్ని సులభతరం చేసేందుకు, అర్హులైన లబ్ధిదారులకు 15 శాతం రాయితీ ధరకు ముడిసరుకు అందుబాటులో ఉంచడం ఈ పథకం లక్ష్యమన్నారు. పలువురు చేనేత కార్మికులకు కలెక్టర్ సత్కరించారు. గైనకాలజిస్ట్ సంపతిరావు శ్రీదేవి, హర్షవల్లి చేనేత ఉత్పత్తుల గురించి వివరించారు. చేనేత కళాకారులకు పూర్తి వైద్యం ఉచితంగా అందజేస్తామన్నారు. కార్యక్రమంలో నాబార్డు డిడి ఎం రమేష్‌కృష్ణ, ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ కన్వీనర్ సన్యాసిరావు, ఆప్కో ఐఒ లక్ష్మీనారాయణ, డిఒ శ్రీనివాసరావు, ఎడిఒలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



దేశ వారసత్వ సంపదైన చేనేత, ఖాదీ రంగాల ప్రాముఖ్యతను గుర్తించి వాటిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. పొందూరు ఎఎఫ్‌కెకె సంఘాన్ని సందర్శించారు. స్వాతంత్రోద్యమంలో కీలకభూమిక పోషించిన చేనేత, ఖాదీ వస్త్రాలను ప్రతిఒక్కరూ వినియోగించడం ద్వారా ఆదరణను పెంచాలన్నారు. ఖాదీ వస్త్రాల తయారీ ప్రక్రియలను పరిశీలించిన అనంతరం నేత, వడుకు కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

నేత కార్మికులకు సన్మానం

పొందూరు ఆంధ్రా ఫైన్ ఖాధీ కార్మికాభివృద్ధి సంఘం ఆధ్వర్యాన ఖాదీ వస్త్రాల తయారీలో ప్రతిభ కనబరిచిన నేత, వడుకు కార్మికులను సంఘ అధ్యక్ష, కార్యదర్శులు గుంటుకు కామేశ్వరప్రసాద్, దండా వెంకటరమణ సన్మానించారు. కార్మికులకు కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలతో చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సిహెచ్.సూర్యనారాయణ, తహశీల్దార్ ఎన్.రమేష్‌కుమార్, ఆర్.రాధ, ఎఎఫ్‌కెకె సొసైటీ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పారా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌కు పూర్ణారావు

స్పాన్సర్‌షిప్ మంజూరు చేయించిన కేంద్రమంత్రి

ప్రజాశక్తి - శ్రీకాకుళం

ఉత్తమ ప్రతిభతో అంగవైకల్యాన్ని ఎదిరించి, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న టెక్కలి మండలం శ్రీరంగం గ్రామానికి చెందిన చాపర పూర్ణారావు అంతర్జాతీయ పారా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యాడు. 21 ఏళ్ల వయసులో రోడ్డు ప్రమాదానికి గురికావడంతో పూర్ణారావు వెన్నెముక పూర్తిగా దెబ్బతింది. మనోధైర్యంతో వైకల్యాన్ని ఎదిరించిన ఆయన.. స్వయంకృషితో పారా బ్యాడ్మింటన్ క్రీడాకారునిగా ఎదిగాడు. ఇప్పటికే దేశం తరుపున పలు అంతర్జాతీయ టోర్నీల్లో పాల్గొని ఏడు పతకాలు సాధించడంతో పాటు 33వ ర్యాంకులో కొనసాగుతున్నాడు. తాజాగా ఇండోనేషియాలో సెప్టెంబరులో నిర్వహించే అంతర్జాతీయ పారా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యాడు.

పేదరికం కారణంగా ఈ పోటీల్లో పాల్గొనేందుకు ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో దాతల సాయం కోసం ఎదురుచూసినా ఫలితం లేకపోవడంతో ఈనెల 4న కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుని కలిసి తన సమస్యను వివరించారు. వెంటనే స్పందించిన ఆయన ప్రతిభకు వైకల్యం, పేదరికం అడ్డం కారాదని ప్రోత్సహించి, అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ మేరకు డ్రీమ్ 11 సంస్థ ప్రతినిధులతో స్వయంగా మాట్లాడి వంద శాతం స్పాన్సర్‌షిప్ మంజూరు చేయించారు. ఇండోనేషియా పర్యటనకు అవసరమైన రూ.1.5 లక్షలను కేటాయించేలా చేశారు. ఈ విషయాన్ని పూర్ణారావుకు స్వయంగా కేంద్రమంత్రి ఫోన్ చేసి చెప్పారు. కేంద్రమంత్రి ప్రోత్సాహం, సాయం మరువలేనిదని కృతజ్ఞతలు తెలిపారు. వంద శాతం దేశానికి పతకం సాధించేందుకు కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు.



సెమినార్‌లో మాట్లాడుతున్న రమాప్రభ

మొబైల్, మత్తుకు బానిస కావద్దు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

యువత, విద్యార్థులు మొబైల్ ఫోన్లు, మత్తు పదార్థాలకు బానిస కావద్దని, దీనివల్ల వారి జీవితం చిన్నాభిన్నం కావడమే కాక కుటుంబం కూడా నాశనమవుతుందని డాక్టర్ కోరెడ్ల రమాప్రభ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యాన 'మాదకద్రవ్యాల నియంత్రణ - పరిష్కార మార్గాలు' అనే అంశంపై నగరంలోని న్యూసెంట్రల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ బి.మల్లేశ్వరరావు అధ్యక్షతన బుధవారం సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొబైల్ ఫోన్లను విజ్ఞానానికి, మంచికి మాత్రమే ఉపయోగించాలని సూచించారు. మత్తు పదార్థాలకు బానిస కావడం వల్ల దొంగతనాలకూ అలవాటు పడతున్నారని తెలిపారు. ఈక్రమంలో అత్యాచారాలకూ వెనకాడడం లేదన్నారు. శ్రీకాకుళం, విశాఖపట్నం డ్రగ్స్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టాలన్నారు. మత్తు పదార్థాలు గురించి మనకు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని, చదువుపై మాత్రమే దృష్టిపెట్టాలని సూచించారు. ఆడపిల్లలు తమను తాము రక్షించుకోవడానికి ఆత్మరక్షణ కోర్సులు నేర్చుకోవాలన్నారు. క్రీడల్లోనూ అమ్మాయిలు ముందుండాలని, ఒలింపిక్స్‌లో మన దేశ అమ్మాయిలు బాగా రాణిస్తున్నారని తెలిపారు. అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో న్యూ సెంట్రల్ స్కూల్ డైరెక్టర్ శ్రీకాంత్, శ్రీ సాయి విద్యా మందిర్ డైరెక్టర్ లక్ష్మణరావు, క్రియేటివ్ చిల్డ్రన్ క్లబ్ జిల్లా కన్వీనర్ కృష్ణారావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి.చందు జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్.రాజు, ఎం.సంతోష్, రాజు, రవి, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 15లోగా ఈ-పంట నమోదు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను సెప్టెంబరు 15వ తేదీలోగా 'ఈ-పంట'లో నమోదు పూర్తి చేయాలని స్పెషల్ చీఫ్ సెక్రటరీ బుడితి రాజశేఖర్ వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన శాఖ డైరెక్టర్లు శనాపతి ఢిల్లీరావు, శ్రీనివాస్‌తో కలిసి అమరావతి నుంచి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పంట సాయం, పంట నష్టరిహారం, పంటల బీమా, ఇతరత్రా ప్రభుత్వ పథకాలు అందాలంటే ఈ-పంట నమోదు తప్పనిసరి అని స్పష్టం చేశారు. దీన్ని బాధ్యతగా తీసుకోవాలని, తూతూమంత్రంగా చేయొద్దని చెప్పారు. రైతులు ఒక రకం పంట సాగు చేస్తే, మరో పంటను సాగు చేసినట్లు నమోదు చేస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. యజమాని, కౌలుదారు అనే విషయాన్ని స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. రీ సర్వే తర్వాత ఉద్యానవన పంటల వివరాలను మరోసారి ఈ-క్రాప్ ద్వారా నమోదు చేయాలని ఆదేశించారు. వ్యవసాయశాఖ సంయుక్త సంచాలకులు కె.శ్రీధర్ మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన, రెవెన్యూ, సర్వే సహాయకులతో కలిసి రోజూ కనీసం వారి పరిధిలో 50 ఎకరాలకు తక్కువ కాకుండా క్షేత్రస్థాయిలో పరిశీలన, నమోదు చేపడుతున్నామని చెప్పారు. యాప్‌లో నమోదైన వివరాలతో సరిపోల్చుకుని జియో కో-ఆర్డినేటర్స్‌తో సహా పంటల ఫొటోలు తీసి అప్‌లోడ్ చేస్తున్నట్లు వివరించారు. నమోదు చేసిన వివరాలన్నీ తెలియజేసి రైతు వేలిముద్ర తీసుకోగానే యాప్ ద్వారానే సంబంధిత ఫోన్ నంబరుకు డిజిటల్ రశీదును జారీ చేస్తున్నట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఉద్యానవనశాఖ అధికారి ఆర్.వి ప్రసాద్, మత్స్యశాఖ డీడీ శ్రీనివాస్, సెరీకల్చర్ ఎడి రాజేంద్రప్రసాద్, పలువురు ఎడిలు, మండల వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న అధికారులు

వ్యవసాయ పరిశోధనలు అవసరం

ప్రజాశక్తి - శ్రీకాకుళం రూరల్

వ్యవసాయాధారిత మన దేశంలో వ్యవసాయ విద్యార్థులకు అపార అవకాశాలు ఉన్నాయని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. మండలంలోని నైర వ్యవసాయ కళాశాల 35వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవరి పంటలో అదనపు పోషక విలువలు జోడించే రకాలను విడుదల చేసే దిశగా పరిశోధన చేయాలని సూచించారు. దేశ ఆహార భద్రతకు కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఇష్టపడి చేసే ఏ పని అయినా మరొకరి సాయం కోసం ఎదురుచూడకుండా, ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేసి విజయం సాధించాలన్నారు. వ్యవసాయశాఖ జెడి కె.శ్రీధర్ మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు సాగులో ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టిసారించి పరిశోధన చేయాలని సూచించారు. సభాధ్యక్షులు, నైర వ్యవసాయ కళాశాల డీన్ మాట్లాడుతూ వ్యవసాయ కళాశాల 1989లో ఆమదాలవలసలో స్థాపించబడి, పూర్తిస్థాయిలో 1995లో నైరలో ఏర్పాటు చేసినట్టు వివరించారు. వ్యవసాయ కళాశాల వ్యవసాయంలో గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్‌లను తీర్చిదిద్దడమే కాకుండా నాలెడ్జ్, టెక్నాలజీ సెంటర్‌గా పనిచేస్తోందని వివరించారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో తాజా సాంకేతికతలను రైతులకు విస్తరించే కేంద్రమని చెప్పారు. అనంతరం ఐ లవ్ ఎజి కాలేజ్ నైర ఐకాన్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఉత్తరాంధ్ర అన్నదాత విగ్రహానికి పూలమాలలు వేసి రైతు సేవలను గుర్తుచేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, వ్యవసాయ శాఖ ఎడిలు, కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి కె.భాగ్యలక్ష్మి, ఆమదాలవలస, రాగోలు వ్యవసాయ పరిశోధనా స్థానాల అధిపతులు జి.చిట్టి బాబు, పి.ఉదయ్‌బాబు, నైర, అలికాం సర్పంచ్‌లు అరవల రవీంద్ర, రంధి అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్



మహేంద్రతనయకు జలకళ

పాతపట్నం : మహేంద్రతనయ నదికి బుధవారం మధ్యాహ్నం నుంచి వరద నీరు వచ్చి చేరుతోంది. మూడు రోజులుగా ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతాలతో పాటు ఒడిశా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు నదిలో వరద నీరు రావడంతో జలకళ కనిపిస్తోంది.

హార్బర్‌లో ఇసుక మేటలు పరిశీలన

ప్రజాశక్తి - నౌపడ

సంతబొమ్మాళి మండలం భావనపాడు ఫిషింగ్ హార్బర్ వద్ద భారీగా చేరిన ఇసుక మేటలను మత్స్యశాఖ అభివృద్ధి అధికారి ధర్మరాజు పాత్రో బుధవారం పరిశీలించారు. స్థానిక మత్స్యకారులతో కలిసి హార్బర్ ప్రాంతాన్ని పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. సుమారు అర కిలోమీటరు వరకు ఏర్పడిన ఇసుక మేటలతో చేపల వేటకు ఆటంకం కలుగుతోందని మత్స్యకారులు వివరించారు. సమస్య తీవ్రంగా ఉందని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని అధికారులు హామీనిచ్చారు. కార్యక్రమంలో మత్స్యశాఖ అసిస్టెంట్ ఎల్.దామోదరరావు, సాగర మిత్ర బి.శ్రీకాంత్, మత్స్యకార సొసైటీ అధ్యక్షులు గురకల ఆదినారాయణ, నాయకులు బి.తులసీదాసు, మాజీ సర్పంచ్ కారాడ పోతయ్య తదితరులు పాల్గొన్నారు.



ఇసుక మేటను పరిశీలిస్తున్న మత్స్యశాఖ అధికారులు

ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు

ఎస్‌పి మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి - శ్రీకాకుళం

శ్రీకాకుళం నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చర్యలు చేపడుతున్నట్లు ఎస్‌పి కె.వి మహేశ్వర రెడ్డి చెప్పారు. నగరంలోని పొట్టి శ్రీరాములు కూడలి, రైతు బజారు, గుజరాతీపేట హయాతీనగరం మార్కెట్ ప్రాంతాలను బుధవారం పరిశీలించారు. పొట్టి శ్రీరాములు కూడలి వద్ద ఆటో డ్రైవర్లతో మాట్లాడుతూ పార్కింగ్‌కు నిర్దేశించిన ప్రదేశాల్లోనే వాహనాలు పార్కింగ్ చేయాలని సూచించారు. ప్రజా రవాణాకు ఎటువంటి అంతరాయం లేకుండా ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనాలు నడపాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఎటువంటి సమస్యలున్నా పోలీసుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఇలిసిపురంలోని రైతుబజారు వద్ద వాహనాలు రాకపోకలు, పార్కింగ్ తదితర అంశాలపై రైతుబజారు నిర్వాహకులను అడిగి తెలుసుకుని ట్రాఫిక్‌కు సంబంధించిన సమస్యలపై ఆరా తీశారు.



విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎస్‌పి మహేశ్వర రెడ్డి

సమస్యలుంటే నేరుగా సంప్రదించండి

స్థానిక మహిళా డిగ్రీ కళాశాల వద్ద విద్యార్థులతో ఎస్‌పి మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కళాశాలకు వెళ్లి వచ్చేటప్పుడు ఆకతాయిల నుంచి ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ సమస్యలు ఉంటే నేరుగా సంప్రదించవచ్చని భరోసానిచ్చారు. ఏదైనా సమస్యలు ఎదురైతే డయల్ 100కు గానీ, తన ఫోన్ నంబరు 6309990800కు గానీ, సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు గానీ సమాచారాన్ని అందించాలన్నారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. కళాశాల పరిసరాల్లో నిరంతరం పోలీస్ పెట్రోలింగ్ చేయించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట సిఐలు ఉమామహేశ్వరరావు, సన్యాసినాయుడు, ట్రాఫిక్ ఎస్ఐ సందీప్ ఉన్నారు.

IN THE HONOURABLE COURT OF THE PRINICIPAL JUNIOR CIVIL JUDGE AT SRIKAKULAM O.S.No.24/2024

Between:- **Andhra Bank (Now Union Bank of India),** Balaga Branch, Srikakulam rep. by in Branch manager. ---Plaintiff
And:- **Sri Venkateswara foodies** rep. by its **Prop. Pinninti Sunita @ K. Sunita.** ---Defendant

To,
Defendant: శ్రీ వెంకటేశ్వర ఫుడీస్ Rep by ప్రో. పిన్నింటి సునీత @ కె.సునీత, D/o సన్యాస రావు, D. No. 3-7/1-1/3-3, కత్తెర వీధి, శ్రీకాకుళం బస్తీ మరియు జిల్లా.

పై నెంబరు దావాను వాది తను బ్యాంకుకు మీరు చేసిన రుణం వసూలు నిమిత్తం వేసియున్నారు. సదరు దావాలో మీకు సమను నిమిత్తము తే09-09-2024 దిన వాయిదా అయి ఉన్నది. కావున ఆ దినము అనగా తే **09-09-2024 దీన ఉదయం గం॥ 10.30 ని॥ లకు** మీరు స్వయముగా గాని లేదా మీ న్యాయవాది ద్వారా గాని హాజరు కావలెను. లేని యెడల మిమ్ములను Ex-Parte చేసి మీ పరోక్షముగ కేసును విచారించి తీర్మానించడం జరుగునని ఈ నోటీసు ద్వారా మీకు తెలియ జేయడమైనది.

// పై కోర్టు ఉత్తర్వుల ప్రకారం //

గుడ్ల శంకరరావు,
న్యాయవాది,
శ్రీకాకుళం, సెల్: 8639952743.

నోటీసు
మహారాజశ్రీ టెక్కలి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
I.P. No. 2/2024

Between:
సత్తి రామమోహనరెడ్డి -పిటీషనర్
AND
1. డబ్బీరు శ్రీనివాసరావు
2. మొర్రి శంకరరావు -రెస్పాండెంట్లు

To:
1. డబ్బీరు శ్రీనివాసరావు, S/o. వెంకట నరసయ్య, 47 సం॥లు, వ్యాపారం, డోర్ నెం. 187, కొణుసుల కొత్తూరు, చాకిపల్లి పోస్ట్, టెక్కలి మండలం, శ్రీకాకుళం జిల్లా, టెక్కలి JCJC. -1వ రెస్పాండెంట్

పై నెంబరు I.P. దావా గ్రంథమునకు సంబంధించి 1వ రెస్పాండెంట్ యొక్క అప్పియరెన్స్ నిమిత్తం **దివి. 16-08-2024 వాయిదాగా అయి ఉన్నది. కాబట్టి మీరు ఆరోజు ఉదయం 10.30 ని॥లకు** శ్రీ కోర్టు వారి ఎదుట స్వయముగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ సంజాయిషీ తెలియజేసుకో వలెను. లేని ఎడల మీకు పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేది: 16-08-2024
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి)

పి.వైకుంఠరావు
టి.వి.నారాయణరెడ్డి
పిటిషనర్ తరపు అడ్వకేట్స్, టెక్కలి

బహిరంగ నోటీసు
మహారాజశ్రీ టెక్కలి సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో
I.P.No: 04/2023

Between:
మాగాపు సబితా దేవి ...Petoitioner
And:
వల్లభ మల్లయ్య వగైరాలు ...Respondents
To
మళ్ళ శుభాషిని, W/o మళ్ళ జయమన్మధరావు, R/at ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజ్, టెక్కలి టౌన్& మండలం,శ్రీకాకుళం జిల్లా.

పై నెంబరు I.P రెస్పాండెంట్స్ పై మహారాజశ్రీ టెక్కలి సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టులో insolvency కొరకు ధాఖలు చేయడమైనది. పై నెంబరు పీటీషనులో 9వ రెస్పాండెంటుకు పలు ధపాలు గా నోటీసు జారీ చేసినప్పటికీ అమలు జరుపుటకు వీలు పడనందున U/o V rule 20 CPC ప్రకారము ప్రత్యామ్నాయంగా సమను ఇందు మూలంగా శ్రీ టెక్కలి సీనియర్ సివిల్ జడ్జ్ వారి ఆదేశానుసారం జారీ చేయడమైనది. కనుక ఈ సమను అందిన వెంటనే మీరు గానీ మీ తరుపున వకీలు గానీ తేది **16-08-2024** న **ఉదయం 10:30 గంటలకు** కోర్టుకు హాజరు కాగలరాని, లేని యడల మీ పరోక్షమున తీర్మానించగలరని తెలియజేయడమైనది.

// పై కోర్టు ఉత్తర్వుల ప్రకారం //

టెక్కలి,
తేదీ: 07-08-2024

పి.సి.హెచ్. అజాద్
న్యాయవాది, టెక్కలి.

IN THE HONOURABLE COURT OF THE IIIrd ADDITIONAL DISTRICT JUDGE CUM FAMILY COURT AT SRIKAKULAM E.P. 14/2023 in VER/ARB. 326/2022

Between:-
M/s Veritas Finance Private Limited represented by Mr. Jami Govind, Authorized Person and Branch Manager, Srikakulam Town and District. ... D.Hr.
And:
Kolla Govinda Rao and another ...J.Drs
To,
1. Kolla Govinda Rao, Hindu, aged 45 Years, R/at D.No. 1 Main Street, Syamalapuram Village, L.N Peta mandalam. Srikakualm District 532 458..
2. Smt. Kolla Dhanalaxmi, W/o Govinda Rao, Hindu, aged about 40 years, R/at R/at D.No.1 Main Street, Syamalapuram Village, L.N Peta mandalam, Srikakualm District

వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని పై నెంబరు అమలులో అవార్డు సొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టే నిమిత్తం పైన ఉదహరించిన న్యాయస్థానంలో **తేది 23-08-2024 ఉదయం గం॥ 10.30 ని॥ ల నుండి సాయంత్రం 5 గం॥ల** మధ్య కాలంలో బహిరంగంగా వేలం వేయబడును. కావున కావలసినవారు ఆ సమయంలో వేలంలో పాల్గొన వచ్చునని ఇందుమూలంగా తెలియపర్చడమైనది.

PETITION SCHEDULE FILED BY THE DECREE HOLDER
MOST RESPECTFULLY SHOWETH AS FOLLOWS:

Srikakulam District - All that the RCC Slab House in Survey No: 38/14 & 38/13, admeasuring 186 Sq. Yards situated at Karakavalasa Panchayathi, Syamalambapuram Village, Lakshminarsapeta Mandal, Amudalavalasa SRO Limits, Srikakulam District and boundaries as below as following:

Bounded by:
North: Site of Boddepalli Sanyasirao, Prakasa
South: House of Executant,
East: Wet land of Laveti Appalasuri,
West: Alikam to Battili Road.
DHR Value: 11,36,133/-
Amine Value: 16,00,000/-
Hearing Date: 23-08-2024
Further Hearing date: 30-08-2024

గంగుల బాస్కరరావు
న్యాయవాది,
శ్రీకాకుళం, సెల్: 9885886269.

IN THE HONOURABLE COURT OF THE PRINICIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM E.A. No. 56/2022 in E.P. No 20/2021 in O.S.No.261/2010

Between: **Potnuru Thavitiraju** ...Petitioner/Decree Holder
And:
Smt. Korada Lakshmikantamma(Died) and others ...Respondents/Jdrs
To,
Respondents/ Jdr's 4 & 7:
R-4: Korada Nagaraju, S/o Late Korada Vasudevarao, Aged about 52 years, residing at C/o Subhodaya Residency and Function Hall, Opp. Electrical Office, G.T. Road, Srikakulam Town and District.
R-7: Baratam Anitha, W/o Baratam Srikanth, Aged about 54 years. House wife residing at Rajugari Street, C/o Baratam Shopping Mall. Parlakhemundi Town and Gajapathi District, Odisha state.

డిక్రీహోల్డర్/వాది పై నెంబరు అమలు ఫిటిషన్ **Judgement Debtor**/ప్రతివాదిపై దాఖలు చేయడమైనది. సదురు **Judgement Debtor No.1/ప్రతివాదిNo:1** చనిపోయినందున మిమ్మలను మరియు ఆమె వారసులను పార్టీలుగా చేర్చమని ఫిటిషన్ **EA.56/2022 in EP.20/2021 in OS.261/2010** దాఖలు చేయగా మీకు నోటిసు సర్వీసు గానందున పేపర్ పబ్లికేషన్ ద్వారా మీ నోటిసు నిమిత్తం **తేది 27-08-2024 వాయిదా ఉన్నది.** గనుక సదరు వాయిదాకు మీరు స్వయంగా గాని అడ్వకేట్ ద్వారా గాని కోర్టుకు పై **తేదిన ఉదయం 10.30 గం॥** లకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపర్చుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షముగా విచారించి తీర్మానించుడమగునవి ఇందుమూలంగా తెలియపర్చడమైనది.

// పై కోర్టు ఉత్తర్వుల ప్రకారం //

యెరుకోల మురళీమోహనరావు
డిక్రీ హోల్డర్ తరుపున న్యాయవాది, శ్రీకాకుళం,
ఫోన్ :- 9440105598.

IN THE HONOURABLE COURT OF THE PRINICIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM E.A. No. 215/2022 in E.A. No 56/2022 in EP. No. 20/2021 in O.S.No.261/2010

Between: **Potnuru Thavitiraju** ...Petitioner/Decree Holder
And:
Smt. Korada Lakshmikantamma(Died) and others ...Respondents/Jdrs
To,
Respondents/ Jdr's 4 & 7:
R-4: Korada Nagaraju, S/o Late Korada Vasudevarao, Aged about 52 years, residing at C/o Subhodaya Residency and Function Hall, Opp. Electrical Office, G.T. Road, Srikakulam Town and District.
R-7: Baratam Anitha, W/o Baratam Srikanth, Aged about 54 years. House wife residing at Rajugari Street, C/o Baratam Shopping Mall. Parlakhemundi Town and Gajapathi District, Odisha state.

డిక్రీహోల్టర్/వాది పై నెంబరు అమలు ఫిటిషన్ **Judgement Debtor**/ప్రతివాదిపై దాఖలు చేయడమైనది.(**Judgement Debtor No.5/** ప్రతివాది**No-5)** చనిపోయినందున మిమ్మలను మరియు ఆమె వారసులను పార్టీలుగా చేర్చమని ఫిటిషన్ **EA.215/2022 in EA.56/2022 in EP.20/2021 in OS.261/2010** దాఖలు చేయగా మీకు నోటిసు సర్వీసు గానందున పేపర్ పబ్లికేషన్ ద్వారా మీ నోటిసు నిమిత్తం **తేది 27-08-2024 వాయిదా ఉన్నది.** గనుక సదరు వాయిదాకు మీరు స్వయంగా గాని అడ్వకేట్ ద్వారా గాని కోర్టుకు పై **తేదిన ఉదయం 10.30 గం॥** లకు హాజరై మీకు గల ఆక్షేపణలు తెలియపర్చుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షముగా విచారించి తీర్మానించుడమగునవి ఇందుమూలంగా తెలియపర్చడమైనది.

// పై కోర్టు ఉత్తర్వుల ప్రకారం //

యెరుకోల మురళీమోహనరావు
డిక్రీ హోల్డర్ తరుపున న్యాయవాది, శ్రీకాకుళం,
ఫోన్ :- 9440105598.

IN THE HONOURABLE COURT OF THE PRINCPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM O.S.79/2023

Between:-
Dharmana Dharmarao ...plaintiff
And:- **Peesa Vijayalakshmi & another** ...Defendants
To,
D-2. Attada Nirmala W/o krishnamruthy, aged 52 years, Household duties, residing at Kalinga street, Santhabommali village and mandal, Srikakulam district.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా, పై నంబరుగల దావాలో మీకు నోటీసులు కోర్టు ద్వారా ఎన్నిసార్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు **తేదీ 22-08-2024 న ఉదయం: గం॥10-30 ని॥** లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరు కాబడి మీ వాదనలు తెలియజేసుకొనవలెను. లేనిచో సదరు దావా మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

// పై కోర్టు ఉత్తర్వుల ప్రకారం //

తంగి శివప్రసాద్ రావు
న్యాయవాది,
శ్రీకాకుళం, సెల్: 9848247076.

IN THE HONOURABLE COURT OF THE PRINCPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM I.A.373/2023 in O.S.79/2023

Between:-
Dharmana Dharmarao ...Petitioner/plaintiff
And:- **Peesa Vijayalakshmi & another** ...Respondents/Defendants
To,
R-2. Attada Nirmala W/o krishnamruthy, aged 52 years, Household duties, residing at Kalinga street, Santhabommali village and mandal, Srikakulam district.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా, పై నంబరుగల పిటిషన్‌లో మీకు నోటీసులు కోర్టు ద్వారా ఎన్నిసార్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు **తేదీ 22-08-2024 న ఉదయం: గం॥10-30 ని॥** లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరు కాబడి మీ వాదనలు తెలియజేసుకొనవలెను. లేనిచో సదరు దావా మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

// పై కోర్టు ఉత్తర్వుల ప్రకారం //

తంగి శివప్రసాద్ రావు
న్యాయవాది,
శ్రీకాకుళం, సెల్: 9848247076.

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT SRIKAKULAM. O.S.No. 569/2022

Between:-
Nakka Simhachalam ...Plaintiff.
And:-
Korada Ratnakararao ...Defendant
To,
Korada Ratnakararao S/o Sreeramamurthy, aged 51 years, Hindu, residing at door no 1-37, Ruppa veedhi, Madapam village, Narasannapeta mandal, srikakulam district.

ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా, పై నంబరుగల దావాలో మీకు నోటీసులు కోర్టు ద్వారా ఎన్నిసార్లు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున మీరు **తేదీ 19-08-2024 న ఉదయం: గం॥10-30 ని॥** లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా కానీ, ప్లీడరు గారి ద్వారా కానీ హాజరు కాబడి మీ వాదనలు తెలియజేసుకొనవలెను. లేనిచో సదరు దావా మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

// పై కోర్టు ఉత్తర్వుల ప్రకారం //

తంగి శివప్రసాద్ రావు
న్యాయవాది,
శ్రీకాకుళం, సెల్: 9848247076.

జిల్లాకు 1300 మెట్రిక్ టన్నుల డిఏపి

వ్యవసాయ శాఖ జెడి శ్రీధర్

ప్రజాశక్తి- పలాస

జిల్లాలో కొరత ఉన్న ప్రాంతాల్లో ఎరువులు సరఫరా చేస్తామని జిల్లా వ్యవసాయ శాఖ జెడి కె.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. 'ప్రజాశక్తి'లో ఈనెల 7వ తేదీన వేధిస్తున్న ఎరువుల కొరత అనే శీర్షికతో వెలువడిన కథనంపై ఆయన వివరణ ఇచ్చారు. జిల్లాకు ఈనెల 8వ తేదీన 1300 మెట్రిక్ టన్నుల డిఏపి వస్తుందని, కొరత ఉన్న ప్రాంతాలకు పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో ఎక్కడా కొరత లేదని పేర్కొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సత్యరాజు

సహారా డిపాజిట్లు చెల్లించాలి

పలాస : సుప్రీం కోర్టు సహారా డిపాజిట్లను ఖాతాదారులకు చెల్లించాలని ఆదేశాలు జారీ చేసినా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోందని, తక్షణమే డబ్బులను ఖాతాదారులకు జమచేయాలని సహారా బాధితుల ఏజెంట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బైపల్లి సత్యరాజు డిమాండ్ చేశారు. కాశీబుగ్గ సహారా కార్యాలయం వద్ద విలేకరులతో మాట్లాడారు. గత 12 ఏళ్లుగా సహారా సంస్థ చేసిన దారుణానికి పేదలైన ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏజెంట్లుగా తాము గ్రామాల్లో తిరగలేకపోతున్నామని వాపోతున్నారు. సహారా సంస్థకు ఉన్న ఆస్తులు డబ్బులను కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొని దేశంలో ఉన్న ప్రతి ఖాతాదారులకు డబ్బులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో సహారా సంస్థ ఖాతాదారుల వివరాలను ఇవ్వడంలేదని చెప్తుతుండడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. ఖాతాదారులకు న్యాయం చేయకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈయనతో పాటు చింతాడ మాధవరావు, కాశీ విశ్వనాథం, రాంచరణ్, రూప్‌సుందర్, కె.విశ్వనాథం, గుడ్ల చంద్రమౌళి, డోకి సూర్యారావు, శ్రీనివాస్ ఉన్నారు.

సాఫ్ట్‌బాల్ టోర్నీ ప్రారంభం

ఎచ్చెర్ల : కేశవరావు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జూనియర్ సాఫ్ట్‌బాల్ బాయ్స్ కోచింగ్ క్యాంపును జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ కన్వీనర్ కలిదిండి వెంకట రామరాజు ప్రారంభించారు. రాష్ట్రస్థాయి జూనియర్ సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్ శ్రీకాకుళం ఆర్ట్స్ కాలేజీ మైదానంలో ఆగస్టు 17 నుంచి 18 వరకు జరుగు టోర్నమెంట్‌కు ముందస్తుగా జిల్లాలో జూనియర్ బాయ్స్ ఎంపికైన 25 మంది క్రీడాకారులతో కేశవరావు పేటలో కోచింగ్ క్యాంపు జరగనుంది. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎం.సాయిరాం, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మెట్ట తిరుపతిరావు, పీడీ ఎం.వి.రమణ, పిఇటి జి.మల్లేష్, మధు, ఉపాధ్యాయులు జగదీష్, దుర్గాప్రసాద్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



సాఫ్ట్‌బాల్ ఆడుతున్న వెంకట రామరాజు

తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి మేలు

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

అమృత తుల్యమైన తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. బుధవారం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి రూస్నీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తల్లిపాల వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడారు. నవజాత శిశువుకు తల్లి అందించే పాలు వ్యాధి నిరోధక శక్తితో పాటు, బిడ్డ సంపూర్ణ ఆరోగ్యానికి దోహదం చేస్తుందన్నారు. అనంతరం తల్లులకు సీమంత కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ప్రసాదరావు, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ శ్యాం సుందరరావు, మెడికల్ ఆఫీసర్ యమున, మాజీ ఎంపిపి డిజిఎం ఆనందరావు, కూటమి నాయకులు పిసిని జగన్నాథం నాయుడు, లెంక శ్యాం, పిన్నింటి బాబ్జీ నాయుడు, రౌతు శ్రీనివాస్, వద్దాది శ్రీనివాసరావు, కనకరావు, ముక్కు ఆదినారాయణ, దన్నాన చిరంజీవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పలాస: తల్లిపాలు బిడ్డకు అమృతం కన్నా మిన్న అని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కాశీబుగ్గ ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యాన బుధవారం తల్లిపాలు వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అలాగే చిన్నారులకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు పీడీ శాంతిశ్రీ, ఐసిడిఎస్ ప్రాజెక్టు పిఒ లావణ్య, డిసిపిఒ రమణ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, విఠలరావు, బడ్డ నాగరాజు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ పాల్గొన్నారు.

మందస : మండల ఆరో అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలలో ఐసిడిఎస్ సిడిపిఒ కె.వసుంధరాదేవి, సూపర్‌వైజర్ వి.రామలక్ష్మి, పి.జయలక్ష్మి, బి.మంగమ్మ, లక్ష్మీనారాయణ, అంగన్వాడీ కార్యకర్త, ఆశా వర్కర్ పాల్గొన్నారు.

ఆమదాలవలస: తల్లి పాలతో బిడ్డ ఆరోగ్యానికి ఎంతో మేలు కలగనుందని ఇండియన్ పీడియాట్రిక్స్ అసోసియేషన్ వైద్యులు చాపర సుందర్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం అధికారి, రోటరీ క్లబ్ పట్టణ కార్యదర్శి జలుమూరు రవిబాబు ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. తల్లిపాలు ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తిరుపతిరావు, పద్మ, పుష్ప, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా 50 డివిజన్ పరిధిలో గల సీపన్నాయుడుపేట, బైరవానిపేట అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహార కిట్లు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి యువ నాయకుడు సీపాన రమేష్ కుమార్, బూత్ ఇన్‌ఛార్జి పొట్నూరు తులసీరాం, టిడిపి నాయకులు పొన్నాడ వెంకటరమణ, అంగన్వాడీ కార్యకర్తలు వెంకట రమణమ్మ, కృష్ణవేణి, ఆయాలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.



రణస్థలం రూరల్: పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

పొందూరు: మండలం కింతలి సెక్టార్ పరిధిలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. పోషక విలువలు కలిగిన పదార్థాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జి.వి.రత్నం, ఎంఎల్‌హెచ్‌పి టి.సుభాషిణి, అంగన్వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌కు వినతులు



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోవిందరావు

ప్రజాశక్తి- పాతపట్నం

నియోజకవర్గంలోని అధికారుల సమక్షంలో ప్రజాదర్బార్ కార్యక్రమం ప్రతి బుధవారమూ నిర్వహిస్తామని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఐదు మండలాల అధికారులతో కలిసి బుధవారం ప్రజాదర్బార్‌లో భాగంగా ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ దర్బార్‌తో ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తామని తెలిపారు. తాగు, సాగునీరు, రోడ్లు, విద్యుత్, హౌసింగ్, రెవెన్యూ సమస్యలపై ఎక్కువగా దరఖాస్తులు వచ్చాయి. వాటిని సంబంధిత అధికారుల సమక్షంలోనే వాటికి పరిష్కారాలనూ ఎమ్మెల్యే అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు సలాన శరత్‌కుమార్, లోతుగడ్డ తులసీవరప్రసాదరావు, తులుగు తిరుపతిరావు, సలాన మోహనరావు, సలాన శ్రావణ్, వెలమల గోవిందరావు, పైల బాబ్జి, వై.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాలను అందజేస్తున్న ఎమ్మెల్యే అశోక్

చదువుతోనే భవిష్యత్

ఎమ్మెల్యే అశోక్

ప్రజాశక్తి- కంచిలి

చదువుతోనే మంచి భవిష్యత్ సాధ్యమవుతుందని, విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పరచుకొని ఆ దిశగా ప్రణాళికాబద్ధంగా చదవాలని ఎమ్మెల్యే బెందాళం అశోక్ సూచించారు. కంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉన్నత చదువులు చదువుకుని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. సెల్‌ఫోన్లకు దూరంగా ఉంటూ చదువులపై శ్రద్ధ పెట్టాలని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జగదీష్ కుమార్, నాయకులు మాదిన రామారావు, బంగారు కురయ్య, ఎం.ఎం.పట్నాయక్, జగదీష్ పట్నాయక్, పిలక చినబాబు, మద్దిల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డు కుటుంబానికి ఆర్థికసాయం

శ్రీకాకుళం : జిల్లా హోంగార్డు యూనిట్, రాజాం పోలీసుస్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ మరణించిన హోంగార్డు కె.శ్రీనివాసరావు భార్య ఉదయకుమారికి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలో సహచర హోంగార్డులు స్వతహాగా అందజేసిన ఒక్కరోజు గౌరవ వేతనం నగదు మొత్తం రూ.4 లక్షల 11 వేలు చెక్కును ఎస్‌పి కె.వి.మహేశ్వర రెడ్డి చేతులమీదుగా బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ హోంగార్డు శ్రీనివాస్ మరణం బాధాకరమని, ఆ కుటుంబానికి పోలీసుశాఖ అండగా ఉంటుందన్నారు. జిల్లాలో హోంగార్డులు ఎవరైనా విధి నిర్వహణలో మరణించినా, ఉద్యోగ విరమణ పొందినా వారికి ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా జిల్లాలో పనిచేస్తున్న సహచర హోంగార్డులు అందరూ స్వచ్ఛందంగా వారి నెలసరి వేతనం నుంచి ఒక్కరోజు వేతనాన్ని విరాళంగా అందజేసి ఆర్థిక భరోసా కల్పిస్తున్న విషయం విధితమే. కార్యక్రమంలో అదనపు ఎస్‌పి జి.ప్రేమ కాజల్, ఆర్మ్డ్ రిజర్వ్ డిఎస్‌పి ఎల్.శేషాద్రి ఉన్నారు.



ఉదయకుమారికి చెక్కును అందజేస్తున్న ఎస్‌పి మహేశ్వరరెడ్డి

నలుగురికి జైలుశిక్ష

నందిగాం: వరకట్నం వేధింపుల కేసులో నలుగురుకి జైలు, జరిమానా టెక్కలి సివిల్ జడ్జి విధించారని ఎస్ఐ మహ్మద్ అమీర్ ఆలీ బుధవారం తెలిపారు. వివరాల్లోకి వెళ్తే... నందిగామ మండలం దొడ్లరామచంద్రాపురం కర్రి అప్పారావు కుమార్తె హేమలతను 2015లో మందస మండలం లోహరిబందకు చెందిన నర్తు హేమరాజుకి ఇచ్చి వివాహం చేశారు. వివాహమైన కొంతకాలం తరువాత అదనపు కట్నం కోసం హేమలత భర్త రామరాజు, అతని అమ్మ కనకమ్మ, అన్నయ్య గోపాలరావు, వదిన సరోజిని ప్రోద్బలంతో హేమలతను చిత్రహింసలకు గురిచేశారు. దీంతో హేమలత నందిగాం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి ఎస్ఐ సత్యనారాయణ కేసు దర్యాప్తు చేపట్టారు. విచారణ నిమిత్తం ముద్దాయిపై నేరం రుజువు కావడంతో హేమరాజుకు 11 నెలల జైలు, రూ.3 వేలు జరిమానా, కనకమ్మ, గోపాలరావు, సరోజనులకు ఒక్కొక్కరికి మూడు నెలలు జైలు, రూ.వెయ్యి జరిమానా టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి విధించినట్లు తెలిపారు.

ద్విచక్ర వాహనం దహనం



దహనమవుతున్న బైక్

వలాన: మండలంలోని బ్రాహ్మణతర్లా సాయి కాలనీ తాళ్ల చెరువు గట్టుపై అదే ప్రాంతానికి చెందిన గరికి ధర్మారావు ద్విచక్ర వాహనాన్ని బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దహనం చేశారు. సాయంత్రం 5 గంటల సమయంలో బైక్‌ను విడిచి పెట్టి పొలానికి వెళ్లాడు. రాత్రి 8 గంటల సమయంలో నిప్పంటించడంతో బైక్ కాలిపోయింది. స్థానికులు చూసి మంటలను ఆర్పేందుకు ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న వాహనదారుడు ఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే పూర్తిగా కాలి పోయింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ కక్షతోనే బైక్‌కు నిప్పు పెట్టి కాల్చారని ఆరోపించారు.

పాముకాటుతో వ్యక్తి మృతి

మెళియాపుట్టి: మండలంలో గంగరాజపురానికి చెందిన అభిమన్యు దొలై (64) మంగళవారం పాముకాటుతో మృతి చెందాడు. వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్లాడు. అక్కడ పాముకాటుకు గురయ్యాడు. వెంటనే ఇంటికి చేరుకున్నారు. కుటుంబ సభ్యులు వైద్యం నిమిత్తం పర్లాకిమిడి ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి రాత్రి మృతి చెందారు. మృతుడికి భార్య కుంతి, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కుటుంబ పెద్దదిక్కును కోల్పోవడంతో కన్నీరుమున్నీరు విలపిస్తున్నారు.

ఇసుక లారీ సీజ్

శ్రీకాకుళం రూరల్ : బైరి సింగుపురం కూడలి వద్ద గార నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని గ్రామ రెవెన్యూ అధికారులు బుధవారం పట్టుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వం ఇసుక పాలసీ రూపొందించి అమల్లోకి వచ్చేంత వరకు మధ్యంతర యంత్రాంగం ఏర్పాటు చేస్తూ అక్రమ ఇసుక రవాణా అరికట్టడంలో భాగంగా నది ప్రాంతంలో గ్రామ రెవిన్యూ అధికారులకు పర్యవేక్షణ అధికారులుగా నియమించారు. ఇందులో భాగంగా బుధవారం ఉదయం గార నుంచి బైరి సింగుపురం జంక్షన్ వద్ద మెయిన్ రోడ్‌లో ఇసుకతో నిండి ఉన్న లారీని, డ్రైవర్ చిలక ఆదినారాయణను పట్టుకున్నారు. లారీని శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఈ దాడుల్లో బైరి, కరజాడ, పొన్నాం, బట్టేరు గ్రామ రెవెన్యూ అధికారులు వై.లక్ష్మణరావు, డి.పాపారావు, వి.ఎస్.గణేష్, ప్రసాద్, టి.యశ్వంత్ పాల్గొన్నారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డిఒ భరత్ నాయక్

పెట్రోల్ బంకు ఏర్పాటుకు స్థల పరిశీలన

పలాస : మండలంలోని సుమ్మాదేవి కూడలి జాతీయ రహదారి సమీపంలో ప్రభుత్వ పెట్రోల్ బంకు ఏర్పాటుకు స్థలాన్ని ఆర్‌డిఒ భరత్ నాయక్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓకే ప్రాంతం కాకుండా మరెక్కడ ఏర్పాటు చేస్తే బాగుంటుంది, అందుకు ప్రభుత్వ స్థలం ఉందా? లేదా? అని పరిశీలిస్తున్నామని చెప్పారు. ఆయనతో పాటు తహశీల్దార్ బి.సత్యం, డిటి లక్ష్మీనారాయణ, ఆర్ఐ నిరంజన్, మండల సర్వేయర్ గిరి, విఆర్ఒ ఖగేశ్వరరావు ఉన్నారు.



మొక్కను నాటుతున్న గోపాల్

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

మందస: పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని గ్రీన్‌ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్ అన్నారు. మండలంలోని బాలాజీపురం హనుమాన్ ఆలయం ఆవరణంలో బాదం, కదంబ, వేప, ఉసిరి, మారేడు, ఇతర నీడనిచ్చే మొక్కలను బుధవారం నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాలు పడే ఈ సమయంలో విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని సమతుల్యం చేయాలని పిలుపునిచ్చారు. ఎరుమాకు తులసీదాసు, గవ్వ భీమారావు, నగరి కరుణాకర్, లక్ష్మీనారాయణ బుద్దాన మాధవరావు, చిరంజీవి, శ్యాంసుందర్ పాల్గొన్నారు.

రేవతీరావు సంతాప సభ

పొందూరు: యంగ్‌స్టార్ యూత్‌క్లబ్ మాజీ ప్రెసిడెంట్, టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు అనకాపల్లి రేవతీరావు సంతాప సభను బుధవారం స్థానిక పట్టుశాలి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యంగ్‌స్టార్ యూత్‌క్లబ్‌కు ఆయన అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో యూత్‌క్లబ్ ప్రెసిడెంట్ మన్నాన వెంకటరావు, క్లబ్ సభ్యులు కాళ్లకూరి శాంతారావు, దండా సూరిబాబు, ఆట్ల చంద్రశేఖరరావు, టిడిపి పట్టణ అధ్యక్షులు అనకాపల్లి శ్రీరంగనాయకులు, మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీరంగనాయకులు

రోజూ చెత్త సేకరించాలి

ప్రజాశక్తి- పొందూరు

గ్రామాల్లో రోజువారీ చెత్తసేకరణను చేపట్టాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. బుధవారం మండలంలోని కొంచాడలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా చెత్తనుంచి సంపద తయారీ విధానాన్ని ఒక సైంటిఫిక్‌గా చేపట్టాలని సూచించారు. అలాగే ఈ కేంద్రం ద్వారా తయారైన ఎరువును రైతులకు ఏ విధంగా ఇస్తున్నారని ప్రశ్నించగా కేజీ రూ.8 చొప్పున 80 కేజీలను విక్రయించినట్లు ఇఒపిఆర్‌డి సింహాచలం తెలిపారు. దీంతో సంపద తయారీకి సంబంధించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ సిహెచ్ సూర్యనారాయణ, సెక్రటరీ రమేష్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



సిబ్బందికి సూచనలు చేస్తున్న కలెక్టర్

చంద్రమోహన్‌కు ఎమ్మెల్సీ ఇవ్వాలి

ప్రజాశక్తి- సోంపేట



టిడిపి సీనియర్ నాయకులు, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు, మత్స్యకార సామాజిక తరగతిలో పట్టున్న నాయకుడు సూరాడ మోహనరావు అని, ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని జిల్లా మత్స్యకార కో-ఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షుడు మైలపిల్లి నరసింగరావు అధినాయకత్వానికి కోరారు. ఈ సందర్భంగా బుధవారం 'ప్రజాశక్తి'తో మాట్లాడారు. టిడిపి విధానాలపై స్పష్టమైన అవగాహన ఉన్న వ్యక్తి అని కొనియాడారు. మండలంలోని ఎర్రముక్కాంకు చెందిన చంద్రమోహన్ ఎన్‌సిసి కంపెనీ ఆధ్వర్యాన 2017లో సోంపేట బీలభూముల్లో నిర్మించ తలపెట్టిన థర్మల్ ప్లాంట్ నిర్మాణానికి వ్యతిరేకంగా తీరప్రాంత మత్స్యకార ఐక్యవేదిక స్థాపించి గ్రామాల్లో ఉద్యమస్ఫూర్తి కలిగించారని అన్నారు. ఈ ఉద్యమంలో సోంపేటకు చెందిన డాక్టర్ కృష్ణమూర్తి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షుడిగా ఉంటూ ప్లాంట్ నిర్మాణాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ప్రజల్లో గుర్తింపు పొందారని చెప్పారు. ఈయనతో పాటు ఎస్‌టి సాధన కమిటీ కన్వీనర్ చీకటి శ్రీరాములు, తీర ప్రాంత మత్స్యకార ఐక్యవేదిక అధ్యక్షుడు మాద సోమయ్య, ఆప్కాబ్ మాజీ డైరెక్టర్ మైలపల్లి త్రినాథరావు, జనసేన రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ బైపల్లి ఈశ్వరరావు ఉన్నారు.

డిఇఒకు అభినందనలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లా విద్యాశాఖ అధికారిగా, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్‌గా అదనపు బాధ్యతలు చేపట్టిన ఎస్.తిరుమల చైతన్యను జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, ఆంధ్రప్రదేశ్ జీవశాస్త్ర ఉపాధ్యాయ ఫోరం జిల్లా అధ్యక్షులు పుట్టా ఉదయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి పూజారి గోవిందరావు, సలహాదారు ఉమామహేశ్వరి, జి.మోషే, బాబురావులు అభినందించారు. డిఇఒ కార్యాలయంలో బుధవారం ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి, జీవ శాస్త్ర ఉపాధ్యాయుల బోధనకు, చెకుముకి సైన్స్ సంబరాలకు సహకరించాలని కోరారు.



తిరుమల చైతన్యను అభినందిస్తున్న నాయకులు

సిఐగా అవతారం బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న సిఐ అవతారం

ప్రజాశక్తి- రణస్థలం, రణస్థలం రూరల్

జె.ఆర్.పురం సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం.అవతారం బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల అనంతరం జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా జె.ఆర్.పురం సిఐగా ఉన్న జి.రామచంద్రరరావును విఆర్‌లో ఉంచగా, శ్రీకాకుళం ట్రాఫిక్ సిఐగా ఉన్న ఎం.అవతారంను జె.ఆర్.పురం సిఐగా ఉన్నతాధికారులు నియమించారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై గట్టి చర్యలు చేపడతామన్నారు. శాంతి భద్రతల విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. గుట్కా, పేకాట, ఇసుక అక్రమ రవాణాకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తేలేదన్నారు. ముఖ్యంగా జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన సిఐకు సర్కిల్ పరిధిలో ఉన్న ఎస్‌ఐలు, సిబ్బంది అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో ఎమ్మెల్యే ఈశ్వరరావును సిఐ మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో శాంతిభద్రతల విషయమై చర్చించారు.

ఆర్‌డబ్ల్యుఎస్ ఫైల్స్ పోలీసుల స్వాధీనం

ప్రజాశక్తి- పలాస

నియోజకవర్గ పరిధిలోని పలాస, వజ్రపుకొత్తూరు, మందస మండలాలకు తాగునీరు అందించే ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయ విలువైన పత్రాలను అపహరించడంతో పట్టణం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ప్రభుత్వంతో కరస్పాండెన్స్ చేసిన వివిధ అభివృద్ధి చేసిన విలువైన పత్రాలు, అభివృద్ధి పనులకు సంబంధించి అంచనా పత్రాలు అవి. కార్యాలయం మార్పిడి జరగ్గానే వాటిని భద్రపరచాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా పాత ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయంలో విడిచి పెట్టడం, వాటిని అమ్ముకొని జీవనం సాగించాలనే చిత్తుకాగితాలు ఏరుకునే వారు సేకరించి కిలోల చొప్పున అమ్ముకోవడం చకచకా జరిగిపోయింది. తీరా అవి విలువైన ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయానికి సంబంధించిన పత్రాలని తెలియడంతో అంతా నెవ్వెరపోయారు. ఈ పత్రాలను అధికారులు చిత్తుకాగితాలని చెప్పడం ఆశ్చర్యం కలిగిస్తుంది. రోడ్డుపై చిత్తు కాకితాలు ఏరుకునే వారి కంట ఆ పత్రాలు కనిపించడంతో వెనుక పాడుబడిన కిటికీని తొలగించి కార్యాలయంలోనికి ప్రవేశించి వాటిని మూటకట్టి రూ.600లకు అమ్ముకున్నారు. ఈ సంఘటన సోమవారం జరగ్గా, మంగళవారం మధ్యాహ్నం సంబంధిత అధికారులకు స్థానికులు సమాచారం అందించారు. అధిఆకరులు కార్యాలయం తెరవగా అందులో పత్రాలు కనిపించకపోవడం, కిటికీ పగలు కొట్టడం చూసి సమీప ఎంపిడిఒ కార్యాలయం సిసి ఫ్యూటేజి పరిశీలించారు. వాటిని ఉదయం పూటే దొంగలు ఎత్తుకెళ్లి చిత్తుకాగితాలుగా అమ్మారని ధ్రువీకరించుకున్నారు. ఈ విషయం సిఎంఒ కార్యాలయం నుంచి కూడా వివరాలు కోరారు. ఎమ్మెల్యే గౌతు శిరీష, ఆర్‌డిఒ భరత్ నాయక్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ జార్జ్ బెనహర్ బుధవారం మధ్యాహ్నం పరిశీలించారు. మొత్తం వ్యవహారంపై దర్యాప్తునకు ఆదేశించడంతో కాశీబుగ్గ సిఐ విజయానంద్ సంబంధిత పత్రాలన్నీ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. అనంతరం వాటిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి ఆర్‌బ్ల్యుఎస్ ఎఇ ప్రసన్న, సిబ్బందితో సంబంధిత పత్రాల వివరాలు సేకరించాలని ఆదేశించారు. 2022లో ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇ కార్యాలయాన్ని అనకాపల్లి తరలించారు. అప్పటికే శిథిలావస్థలో ఉన్న ఆర్‌డబ్ల్యుఎస్ డివిజన్ కార్యాలయాన్ని ఇఇ కార్యాలయంగా మార్చారు. ఆ సమయంలో 2007 తర్వాత ఉన్న ఫైల్స్, ఎం.బుక్స్, విలువైన పత్రాలను తీసుకువెళ్లారు. 2007 ముందు ఉన్న ఫైల్స్ పత్రాలను విడిచి పెట్టడంతో వాటికి రక్షణ లేకుండాపోయింది.



వివరాలు సేకరిస్తున్న ఎమ్మెల్యే శిరీష

ఫీల్డ్ అసిస్టెంట్‌పై విచారణ



సచివాలయంలో విచారణ నిర్వహిస్తున్న ఎపిడి లోకేష్

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలోని తోటాడ గ్రామ ఫీల్డు అసిస్టెంట్ పైడి సత్యనారాయణపై అదే గ్రామానికి చెందిన తాండ్ర రంగారావు, కొంతమంది గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో ఉపాధిహామీ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లోకేష్ విచారణ చేపట్టారు. శుక్రవారం తోటాడ సచివాలయంలో ఉపాధిహామీ కూలీల సమక్షంలో విచారణ నిర్వహించారు. ఫీల్డు అసిస్టెంట్ గ్రామంలో లేని వారి పేరిట మస్టర్లు వేసి నిధులు దుర్వినియోగం చేశారని గ్రామస్తులు, పలువురు కూలీలు విచారణ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో ఎటువంటి గొడవలు జరగకుండా ఎస్ఐ కె.వెంకటేష్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు. పలువురు కూలీల నుంచి ఏపీడీ లోకేష్ వాంగ్మూలాన్ని రికార్డు చేశారు. ఈ సందర్భంగా ఎపిడి మాట్లాడుతూ ఉపాధిహామీ కూలీల ఫిర్యాదు మేరకు విచారణ చేశానని, డ్వామా పీడీ చిట్టిరాజుకు నివేదిస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఎపిఒ సురవరపు లక్ష్మీనరసమ్మ, దూసి పిహెచ్‌సి మాజీ ఛైర్మన్ హనుమంతు బాలకృష్ణ, టెక్నికల్ అసిస్టెంట్, ఉపాధిహామీ కూలీలు పాల్గొన్నారు.



చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న సిబ్బంది

ఠాగూర్‌కి నివాళి

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

స్థానిక శాంతినికేతన్ హైస్కూల్‌లో రవీంద్రనాథ్ ఠాగూర్ వర్థంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ముందుగా స్కూల్ ఛైర్మన్ డి.కృష్ణమూర్తిరెడ్డి రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కవి అయిన ఠాగూర్ 1913లో గీతాంజలి రచనకు నోబెల్ బహుమతి పొంది ఈ ఘనత సాధించిన తొలి భారతీయుడిగా నిలిచారని అన్నారు. భారత జాతీయ గీతం జనగణమణ కూడా ఠాగూర్ రచించినదేని అన్నారు. కార్యక్రమంలో స్కూల్ మేనేజర్ కె.సి.పూరి, ఉపాధ్యాయులు సురేఖ పట్నాయక్, పద్మజ, తనూజ, ఇంటరాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ తేజేష్, సెక్రటరీ డి.హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

అరసవల్లి అభివృద్ధికి విరాళం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి నగరంలోని బలగ మడ్డి వీధికి చెందిన జాక గురువులు రూ.1,01116 విరాళంగా అందజేశారు. భార్య అచ్చమ్మ, కుటుంబ సభ్యులతో కలిసి ఆలయాన్ని బుధవారం సందర్శించిన అనంతరం ఇఒ చంద్రశేఖర్‌ను కలిసి విరాళాన్ని అందజేశారు.



చెక్కును అందజేస్తున్న గురువులు

ఎరువుల పంపిణీ



ఇచ్ఛాపురం : ఎరువులను పంపిణీ చేస్తున్న ఢిల్లీరావు

ప్రజాశక్తి- వజ్రపుకొత్తూరు

టిడిపి ప్రభుత్వం రైతుల పక్షపాతని తెలుగు యువత మండల ప్రధాన కార్యదర్శి కొనారి కిరణ్ కుమార్ అన్నారు. మండలంలోని పెద్దబొడ్డపాడు రైతు సేవా కేంద్రం వద్ద బుధవారం రైతులకు ఎరువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లో ఎమ్మెల్యే గౌతు శిరీష దృఢ సంకల్పంతో వంశధార శివారు ప్రాంతాలకు నీరు అందించిన రైతు ప్రభుత్వం టిడిపి అని అన్నారు. విత్తనాలు, ఎరువులు సకాలంలో రైతులకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. టిడిపి నాయకులు దుంపల వల్లభరావు, అధ్యక్షులు కోనారి అప్పారావు, అగ్రికల్చర్ సహాయకులు అపర్ణ పాల్గొన్నారు.

మెళియాపుట్టి : రైతుల అభివృద్ధి టిడిపితోనే సాధ్యమని టిడిపి జిల్లా మహిళా ఉపాధ్యక్షులు, మాజీ సర్పంచ్ బూర్ల లలిత కుమారి అన్నారు. మండలంలోని పెద్దలక్ష్మీపురంలో రైతులకు ఎరువులను పంపిణీ చేశారు. అన్నదాత సుఖీభవ పేరిట పెట్టుబడి సాయం కింద ప్రతి రైతు బ్యాంకు ఖాతాలో రూ.20 వేలు జమ చేయనున్నారని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ సచివాలయ అధికారి సూర్య, టిడిపి నాయకులు బి.ఢిల్లీరావు, మడపాల శశిభూషణరావు, తిరుపతిరావు, వంజంగి రమేష్, ఎ.నూకరాజు, రుషికేశ్వరరావు, ఆనందరావు పాల్గొన్నారు.



మెళియాపుట్టి : ఎరువులను పంపిణీ చేస్తున్న లలితకుమారి

ఇచ్ఛాపురం : మండలంలోని కేశుపురం రైతు సేవా కేంద్రం వద్ద మాజీ ఎంపిపి దక్కత ఢిల్లీరావు రైతులకు ఎరువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ భవానీశంకర్, విఆర్ఒ శంకర్, దక్కత కామేశ్వరరావు, నరేంద్ర, పురుషోత్తం, హరికృష్ణ, నీలాద్రి, హేమసుందర్, తిమ్మరాజ్, శ్యామ్‌సుందర్, తిరుపతి, మన్మథ, ధర్మ, గణేష్, నూకరాజు, వాసు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శిరీష

ఫీడ్ గది ప్రారంభం

ప్రజాశక్తి- పలాస

స్థానిక ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద ఐసిడిఎస్ ఆధ్వర్యాన నిర్వహించే బ్రెస్ట్ ఫీడ్ గదిని బుధవారం ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు నిత్యం రద్దీగా ఉండే కాంప్లెక్స్‌లో ఇటువంటి కేంద్రాలు ప్రారంభించడం శుభపరిణామని అన్నారు. రద్దీగా ఉన్న సమయాల్లో పిల్లలకు పాలు ఇచ్చేందుకు తల్లులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారని అన్నారు. దీన్ని గుర్తించి ప్రత్యేక గదిని కేటాయించడంపై నిర్వాహకులకు అభినందించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు వజ్జ బాబూరావు, లొడగల కామేశ్వరరావుయాదవ్, పీరుకట్ల విఠల్, దడియాల నర్సింహులు, బడ్డ నాగరాజు, ఎం.నరేంద్ర (చిన్ని), సప్ప నవీన్, టంకాల రవిశంకర్ గుప్త, గురిటి సూర్యనారాయణ, పీడీ శాంతిశ్రీ, పిఒ లావణ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

ప్రజాశక్తి- నరసన్నపేట

నరసన్నపేట పరిధిలోని బొరిగివలస రెవెన్యూ పరిధిలో కొన్నేళ్లుగా నెలకొని ఉన్న గ్రామకంఠ భూ సమస్యలను ఎమ్మెల్యే బొగ్గు రమణమూర్తి ఇటీవల పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బోయిన సతీష్, కోరాడ రామచంద్రరావు, తాలాబక్తుల గోవిందరావు, బోయిన ఆనందరావు, లక్కోజి రామకృష్ణను ఎమ్మెల్యేను బుధవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ 18/1 సర్వే నంబరులో బొరిగివలస రెవెన్యూ పరిధిలోని కలివరపుపేట, ఆదివారంపేట, లక్ష్మన్నపేట 1,2, తమ్మయ్యపేట, పారుపల్లి, తిరుమల వీధి, వీరన్నాయుడు కాలనీ తదితర ప్రాంతాల్లో గ్రామకంఠలో తాత, తల్లిదండ్రుల నుంచి ఇళ్లు నిర్మించుకుని ఉన్నామని తెలిపారు. అప్పటికి రిజిస్ట్రేషన్లు కాకపోవడంతో క్రయవిక్రయలు సాగకపోవడంతో ఆరేళ్లుగా ఇబ్బందులు పడ్డామని తెలిపారు. ఎమ్మెల్యే చొరవ చూపి సమస్యను పరిష్కరించారని తెలిపారు.



సర్పంచ్‌తో మాట్లాడుతున్న డిఎస్‌పి శ్రీనివాసరావు

ప్రశాంత ఎన్నికకు సహకరించాలి

ఇచ్ఛాపురం : మండలంలోని గురువారం జరగనున్న స్కూల్ కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కాశీబుగ్గ డిఎస్‌పి పి.శ్రీనివాసరావు సూచించారు. డిఎస్‌పిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా ఇచ్ఛాపురం వచ్చారు. మండలంలోని ఈదుపురం పంచాయతీ సందర్శించారు. సర్పంచ్ నర్తు వరప్రసాద్‌తో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈయనతో పాటు రూరల్ ఎస్‌ఐ లక్ష్మణరావు ఉన్నారు.

ఎమ్మెల్యే రమణమూర్తి పరామర్శ

నరసన్నపేట : పట్టణంలోని ఆదివారంపేటకు చెందిన టిడిపి నాయకులు చింతు భాస్కరరావు అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి బుధవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా భాస్కరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

మహిళా కళాశాలలో వర్క్‌షాపు

శ్రీకాకుళం అర్బన్ : ఉన్నత విద్యాశాఖ ఆధ్వర్యాన ప్రభుత్వ మహిళా కళాశాల 'సెల్ అండ్ సీక్' పేరిట నిర్వహిస్తున్న ఐదు రోజుల వర్క్‌షాపును ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సూర్యచంద్రరావు ప్రారంభించారు. బుధవారం నుంచి ఐదు రోజుల పాటు ఈవర్క్‌షాపు జరగనుంది. ఈ వర్క్‌షాపు వలన అధ్యాపకుల్లో నూతన పాఠ్యాంశాలపై బోధన, మెళకువలు నేర్చుకునేందుకు దోహదపడుతుందని చెప్పారు. కళాశాల భౌతిక శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ బి.రాధాకృష్ణ కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్నారు. రిసోర్స్ పర్సన్లుగా డాక్టర్ జి.రవికుమార్, డాక్టర్.ఎస్. ఢిల్లేశ్వరరావు, డాక్టర్ బి.ప్రభాకరరావు, లలితా కుమారి, డాక్టర్ ఆర్.రవిశంకర్, కోటేశ్వరరావు, డాక్టర్. ఆర్. శ్రీనివాసరావు పాత్రో, రామారావులు వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని తెలుగు, హిందీ, సంస్కృతం భాషల అధ్యాపకులు హాజరయ్యారు.

బాక్సింగ్ క్లబ్ ప్రారంభం

శ్రీకాకుళం అర్బన్: నగరంలో ఎన్‌టిఆర్ మున్సిపల్ గ్రౌండ్‌లో నూతన బాక్సింగ్ క్లబ్‌ను సీనియర్ బాక్సింగ్ కోచ్ ఉమా మహేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలపై ఆసక్తి పెంచుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని, అప్పుడే జిల్లా కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయన్నారు. బాస్కెట్ బాల్ సీనియర్ కోచ్ అర్జున్, క్లబ్ ప్రెసిడెంట్ నటుకుల మోహన్‌లు క్రీడాకారులను అభినందించారు. జిల్లాలో ఎంతో మంది క్రీడాకారులు ఉన్నత స్థాయిలో రాణించారని, వారిని స్ఫూర్తిగా తీసుకుని కృషి, పట్టుదలతో నేర్చు కోవాలన్నారు. రాష్ట్ర బాక్సింగ్ సెక్రటరీ లక్ష్మణ్, సీనియర్ బాక్సర్‌లు రాజీవ్, చిన్ని, కొర్లయ్య, పాల్గొన్నారు.

చిన్నారికి సైకిల్ వితరణ

శ్రీకాకుళం అర్బన్: తండ్రి అనారోగ్యానికి గురై ఇబ్బందులు పడుతున్న నగరంలోని పిఎన్ కాలనీకి చెందిన జె.లక్ష్మణరావు కుమార్తెకు శ్రీనివాస మెడికల్స్ ఉద్యోగి జరుగుల్ల రాజు తనవంతు సాయంగా సైకిల్ అందజేశాడు. తన కుమార్తె స్కూల్‌కు వెళ్లేందుకు వీలుగా అవసరమైన సాయాన్ని అందించ డంతో లివర్ కేన్సర్‌తో బాధపడుతున్న లక్ష్మణరావు కృతజ్ఞతలు తెలిపారు.

తహశీల్దార్‌ను కలిసిన అన్నాజీరావు

ఆమదాలవలస: మండల తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రాంబాబును రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి సనపల అన్నాజీరావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం శాలువ కప్పి సత్కరించారు. మండలంలో పేరుకు పోయిన ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఆయనతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డేపల్లి గోవింద గోపాల్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి లఖినేని నారాయణరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బస్వా షణ్ముఖరావు, ఎస్‌సిసెల్ విభాగం కార్యదర్శి వెంకటరమణ ఉన్నారు.

స్నేహితుని కుటుంబానికి బాసట

వజ్రపుకొత్తూరు: ఒకే తరగతి గదిలో చదువుకొని విద్యాబుద్ధులు నేర్చుకున్నారు. తోటి స్నేహితుడి అకాల మృతి వారిని కుంగదీసింది. ఆ కుటుంబాన్ని తోటి స్నేహితులు ఆదుకోవాలని తలపోసారు. నగరంపల్లి ఉన్నత పాఠశాల 2003 పదో తరగతి బ్యాచ్ గుల్లలపాడుకు చెందిన బగాది నాగార్జున పచ్చ కామెర్లు వ్యాధితో బాధపడుతూ ఇటీవల మృతి చెందాడు. బుధవారం తోటి మిత్రులు గుల్లలపాడులోని మృతుడి భార్య శిరీషకు రూ.33,200 ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో శిష్టు గౌతంకుమార్, ఆర్.శ్రీనివాసరావు, కణితి సూర్యారావు, ఆకుల కామేశ్వరరావు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంతోనే అభివృద్ధి

పలాస: సాంకేతిక పరిజ్ఞానంతోనే ఆధునిక సమాజ అభివృద్ధి అని బ్రాహ్మణతర్లా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్.వి.రమణారావు అన్నారు. మండలంలోని బ్రాహ్మణతర్లా ఉన్నత పాఠశాలలో బుధవారం టాటా కన్సల్టేన్సీ సర్వీసెస్ కంపెనీ ఆధ్వర్యాన స్మార్ట్ ఇండియా నిర్మాణంలో యువత పాత్ర అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి జూనియర్ (6,7,8 తరగతులకు) సీనియర్ (9,10 తరగతులకు) విభాగాలలో వేర్వేరుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన వారికి మెడల్స్, ప్రశంసాపత్రాలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యాసరచన పోటీల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు మేధాశక్తి పెరుగుతుందన్నారు. టిసిఎస్ సభ్యులు భుజంగరావు, ఉపాధ్యాయులు అప్పన్న ఈశ్వరరావు, కొయ్యల శ్రీనివాసరావు, పద్మలోచనం పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో చేతివృత్తులకు జీవం

ప్రజాశక్తి- లావేరు

సిఎం చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వంలో చేతివృత్తులకు జీవం వస్తుందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బుధవారం మండలంలోని అప్పాపురంలో చేనేత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేతకార్మికుల ఇళ్లకు వెళ్లి మగ్గాలను పరిశీలించి వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహిళా, పురుష కార్మికులను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో చేతివృత్తులు కనుమరుగవ్వగా చేనేతకు ఆదరణ ఉందన్నారు. చేతివృత్తులకు గతంలో చంద్రబాబు ప్రభుత్వంలో ఆదరణ పథకంతో వృత్తిదారులను అదుకున్నారని, మరలా కూటమి ప్రభుత్వం సిఎం చంద్రబాబునాయుడు చేతివృత్తులకు జీవం పోసి అదుకుంటా రన్నారు. చేనేతకు మార్కెటింగ్ సదుపాయం కల్పించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అన్నివిధాలా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

అదుకుంటామన్నారు. గ్రామంలో చేనేత సొసైటీకి షెడ్ల నిర్మాణానికి రూ.కోటి నిధులతో రెండేళ్లలో భవన నిర్మాణలు చేపడతామన్నారు. కార్యక్రమంలో లావేరు టిడిపి మండల అధ్యక్షుడు ముప్పిడి సురేష్, ఎఎంసి మాజీ చైర్మన్ యినపకుర్తి తోటయ్యదొర, మధుబాబు, మాజీ సర్పంచ్ గంట్యాడ మహేష్, మాజీ ఎంపిపి ఎం.వెంకటరమణ, అర్. ప్రకాశరావు, రణస్థలం మాజీ ఎంపిపి డిజిఎం ఆనందరావు, మాజీ సర్పంచ్ ముప్పిడి మురళీమోహన్, నేతకార్మికులు బాసిన దాలిరాజు, బట్ట శ్రీను, అప్పలస్వామి, అప్పల నాయుడు, జగ్గన్నదొర, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పొందూరు: పట్టణంలోని సాయిబాబా చేనేత సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహించారు. పట్టణంలోని చేనేత వాడ నుంచి చేనేత సొసైటీ వరకూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో చేనేత సొసైటీ మేనేజర్ వట్టం శ్రీనివాసరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు బి.ఉమామహేశ్వరరావు, సీనియర్ నాయకులు పూడి తిరుపతిరావు, చేనేత సొసైటీ మాజీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఎ.పాపారావు, కాలెపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ చేనేత దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ రాబిన్ కుమార్ పాడి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత వస్త్రాల ప్రాముఖ్యత, విశిష్టత, స్వతంత్ర ఉద్యమం విదేశీ వస్త్ర బహిష్కరణ సమయంలో గాంధీ అనుసరించిన స్వదేశీ వస్త్ర ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, అధ్యాపకులు సంతోష్‌కుమార్, నాగేశ్వరరావు, బృందావనం, దుర్యోధన పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలుపుదల

పలాస : కాశీబుగ్గ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఇఇ జి.ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. కాశీబుగ్గ పరిధిలో శ్రీనివాస నగర్, రోటరీ నగర్, నిత్యానందనగర్, మండల పరిషత్ కార్యాలయం ఏరియా, పండా క్వార్టర్స్, పండా తోట, వెంకటేశ్వర కాలనీ, పూజారివీధి, కాశీబుగ్గ ఉన్నత పాఠశాల రోడ్డు, శాంతి నగర్, రైల్వేస్టేషన్, పద్మనాభపురం, మేధా పాఠశాల వెనుక భాగం, తిలక్ నగర్, జీడి పరిశ్రమల ఏరియా, కిడ్నీ ఆసుపత్రి, నెమలి, నారాయణపురం, రెంటి కోట, తర్లకోట, లొద్దభద్ర, అల్లుకోల తదితర ప్రాంతాల్లో విద్యుత్ మరమ్మతులు చేపట్టేందుకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నరసన్నపేట: ఈ నెల 9న నరసన్నపేట టౌన్ పరిధిలో 11 కెవి ఫీడర్‌లోని వీధులకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటలు వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఎఇ కోటీశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. గాంధీనగర్, కొత్తవీధి, నాయుడు వీధి, నేతాజీవీధి, భవానీపురం, దేశవానిపేట, పిఎన్‌కాలనీ, లక్ష్మణపేట, ఆదివారంపేట, వీరన్నాయుడు కాలనీ, తిరుమల వీధి, బొరిగివలస, ఈదులవలసకు సరఫరా నిలుపుదల చేస్తున్నామన్నారు.

టెక్కలి రూరల్ : మండలంలో తలగాం, పెద్దరోకపల్లి, సీతారాంపల్లి గ్రామాలకు శుక్రవారం విద్యుత్ నిలుపుదల చేస్తున్నామని ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.శంకర్రావు ఒక ప్రకటనలో తెలిపారు. 11 కెవి వార్షిక మరమ్మతులు చేయడంతో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలుపుదల చేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆమదాలవలస : పట్టణ పరిధిలోని 33, 11 కెవి పార్వతీశంపేట సబ్‌స్టేషన్ పరిధిలో 11కెవి వెంకయ్యపేట ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించుట, విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 8న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు విద్యుత్ శాఖ ఇఇ సత్తారు బయ్యన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. పురపాలక సంఘ పరిధిలోని బొడ్డేపల్లిపేట, వెంకయ్యపేట, లక్ష్ముడుపేట, తిమ్మాపురం, జగ్గు శాస్త్రులపేట, ఎపి టిడ్కో, చంద్ర హర్ష ఆక్వా, కెజిబివి, ఉన్నత పాఠశాల, ఆర్‌ఆర్ గ్రానైట్ తదితర ప్రాంతాలకు, మండల పరిధిలో మండాది, మండాది బ్రిక్ ఇండస్ట్రీ, అక్కులపేట, సంత కొత్తవలస, ధన్నానపేట, తాళ్ళవలస ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేటి నుంచి సర్పంచ్‌లకు శిక్షణ

పోలాకి: ప్రజాప్రతినిధులు, కార్యదర్శులకు మండల పరిషత్ కార్యాలయంలో ఎనిమిది నుంచి పదో తరగతి వరకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ ఉషశ్రీ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. ఈ మూడు రోజుల పాటు శానిటేషన్, సొలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, జిపిడిపిస్ర్కూటిని, స్ట్రీట్ లైట్స్ నిర్వాణ తదితర అంశాలపై శిక్షణ ఉంటుందని తెలిపారు.

నౌపడ : సంతబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లకు, కార్యదర్శులకు గురువారం మూడు రోజుల పాటు శిక్షణా తరగతులు చేస్తున్నామని ఎంపిడిఒ ప్రేమలీల ఓ ప్రకటనలో తెలిపారు. పారిశుధ్యం నిర్వహణ, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, జిపిడిపి స్క్రూటినీ, వీధిలైట్ల ఏర్పాటుపై శిక్షణ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. రోజూ ఉదయం 9 సాయంత్రం 6 గంటల వరకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. మండలంలోని 34 పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొవాలన్నారు.

మెళియాపుట్టి : స్థానిక ఎన్‌ఆర్‌ఇజిఎస్ కార్యాలయంలో శానిటేషన్, వేస్ట్ మేనేజ్‌మెంట్‌పై ఈ నెల 8 నుంచి పది వరకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని ఎంపిడిఒ జి.భాస్కరరావు ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచ్‌లు, కార్యదర్శులు సకాలంలో హాజరుకావాలని సూచించారు.

ఆమదాలవలస : గురువారం నుంచి సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులకు ఎంపిడిఒ కార్యాలయ సమావేశ మందిరంలో మూడు రోజుల పాటు శిక్షణను ఇవ్వనున్నట్లు ఎంపిడిఒ ఎస్.వాసుదేవరావు తెలిపారు. ఆగస్టు 8 నుంచి 10వ తేదీ వరకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాల్లో గ్రామ పంచాయతీ విధులు, బాధ్యతలు, పారిశుధ్యం, ఘనవ్యర్థాల నిర్వహణ, చెత్త సేకరణ, తడి, పొడి చెత్త వేరు చేయుట, వర్మీ కంపోస్ట్ తయారు చేయుట, మార్కెటింగ్, వీధిదీపాల ఏర్పాటు, నిర్వహణ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణకు అందరూ హాజరుకావాలని కోరారు.



ఎస్‌పికి పూలమొక్కను అందజేస్తున్న కొత్తూరు సిఐ ప్రసాద్

ఎస్‌పిని కలిసిన సిఐలు

శ్రీకాకుళం : స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ ప్రసాద్ బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి కె.వి.మహేశ్వర రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలు, నిర్వహించాల్సిన విధులు, బాధ్యతలపై ఎస్‌పి దిశా నిర్దేశం చేసారు. సిఐ ప్రసాద్ విశాఖపట్నం రేంజ్ విఆర్ నుంచి కొత్తూరు సిఐగా బాధ్యతలు చేపట్టారు. అలాగే జెఆర్‌పురం సిఐగా బాధ్యతలు చేపట్టిన అవతారం ఎస్‌పిని కలిసి పూలమొక్కను అందజేశారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

బూర్జ: మండలంలోని చీడివలసలో బుధవారం ముమ్మరంగా పారిశుధ్య పనులను చేపట్టారు. గ్రామంలో మురుగు కాలువలు ఉన్నప్పటికీ పూడికలు పేరుకుపోవడంతో మురుగునీరు రహదారులపైకి వచ్చి నిల్వ ఉండిపోతుందని, నివాస ప్రాంతాల సమీపంలో చెత్తకుప్పలు పేరుకు పోయాయని ఇఒపిఆర్‌డి విజయలక్ష్మి తెలిపారు. అయితే విస్తారంగా కురుస్తున్న వర్షాలు కారణంగా వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. ముందస్తుగా బుధవారం జెసిబిని ఏర్పాటు చేసి కాలువల్లో పూడికలను తీసి మురుగునీరు రహదారిపై రాకుండా చర్యలు తీసుకున్నామన్నారు. అంతే కాకుండా నివాస పరిసర ప్రాంతాల్లో ఉన్న చెత్త కుప్పలను తొలగించి వ్యాధులు వ్యాప్తి చెందకుండా గ్రామమంతా బ్లీచింగ్ జల్లించారు. విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

లైంగిక దాడులపై పోరాడుదాం

పలాస: లైంగిక దాడులకు వ్యతిరేకంగా పోరాడుదామని ప్రగతిశీల మహిళా సంఘం (పిఒడబ్ల్యు) జిల్లా అధ్యక్షులు బదకల ఈశ్వరమ్మ అన్నారు. మండలంలోని చిన్న నీలావతిలో బుధవారం పిఒడబ్ల్యు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ క్షణం ఏం జరుగుతుందో అన్న అభద్రతతో మహిళలు, వారు తల్లిదండ్రులు నిత్యం ఆందోళన గురవుతున్నారు. వికసించాల్సిన పిల్లలకు విష సంస్కృతిని నింపు తున్నారని, దీనిపై ముమ్మాటికీ పాలకవర్గాలు బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలు దళితులు బలహీన తరగతుల మహిళలే ఎక్కువ అన్యాయానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సామ్రాజ్య విష సంస్కృతికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో గుండమ్మ, సరస్వతి పాల్గొన్నారు.

ఇంటింటా ఫీవర్ సర్వే

టెక్కలి రూరల్: జ్వరాలను గుర్తించి వెంట వెంటనే చికిత్స అందించడానికి ఇంటింటా ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నట్లు కె.కొత్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్.గాయత్రి తెలిపారు. ఈ మేరకు గ్రామంలో బుధవారం ఇంటింటికీ వెళ్లి ఫీవర్ సర్వే చేపట్టారు. పది సచివాలయాల్లోని ఎఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్లు బృందాలు ఇంటింటికీ వెళ్లి ఫీవర్ సర్వే చేస్తున్నట్లు పేర్కొన్నారు. సర్వేలో జ్వరంతో బాధపడుతున్న వారిని, అనుమానం ఉన్న వారిని గుర్తించి అక్కడికక్కడే వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మిగతా కేసులకు రక్తనమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపిస్తున్నామని అన్నారు. జ్వరాలు ఎక్కువగా ఉన్న ప్రాంతంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు.

చిత్తశుద్ధితో పనిచేస్తే మంచి ఫలితాలు

డ్వామా పీడీ జి.వి చిట్టిరాజు

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

ఉపాధి హామీ సిబ్బంది చిత్తశుద్ధితో విధులు నిర్వహించి క్షేత్రస్థాయిలో నాణ్యమైన ఫలితాలు తీసుకురావడం ద్వారా స్థిరాస్తులు, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కలుగుతాయని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జి.వి చిట్టిరాజు అన్నారు. నగరంలోని డ్వామా జిల్లా కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. సాంకేతిక అంశాలపై క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన ఉన్నట్లయితే కూలీల సగటు కూలి పెరుగుతుందన్నారు. ఉపాధి హామీ పనితీరును ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా నిశితంగా పరిశీలిస్తున్నారని, ఈ విషయాన్ని సిబ్బంది గమనించాలన్నారు. వ్యవసాయ అనుబంధ పనులకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ఈనెల 15వ తేదీన జిల్లాలోని అన్ని అమృత్ సరోవర్ చెరువుల వద్ద జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సవాలను నిర్వహించాలన్నారు. ప్రస్తుతం వర్షాలు



మాట్లాడుతున్న డ్వామా పీడీ చిట్టిరాజు

కురుస్తున్నందున ప్లాంటేషన్, హార్టికల్చర్ పనులను ప్రారంభించి తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. ఫారం పాండ్స్, ఫిష్ పాండ్స్, కందకాల పనులు ప్రారంభించి జాబ్‌కార్డుదారులకు ఉపాధిని చూపించాలని సూచించారు. పని కోరిన వారందరికీ ఉపాధి చూపించాలని, అదే సమయంలో ఎస్‌సి, ఎస్‌టి, వికలాంగులకు వంద శాతం ఉపాధి కల్పించాలని స్పష్టం చేశారు. విజిలెన్స్ అధికారి బి.లవరాజు మాట్లాడుతూ సామాజిక తనిఖీ రికవరీలను తక్షణమే చెల్లించాలని, లేకుంటే రెవెన్యూ రికవరీ చట్టం ప్రకారం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సమావేశంలో ఫైనాన్స్ మేనేజర్ స్వరూపరాణి, ఎపిడిలు మురళీకృష్ణ, శైలజ, పి.రాధ, ఎపిఒలు, ఇంజినీరింగ్ కన్సల్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిస్తున్న చంద్రశేఖర్ తదితరులు

ప్రతి సెంటుకూ సాగునీరు

ప్రజాశక్తి- ఆమదాలవలస

మండలంలో ప్రతి సెంటు భూమికి సాగునీరు అందిస్తామని టిడిపి నాయకుడు తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. బుధవారం రూ.6 లక్షలతో ఆధునికీకరించిన ఈసర్లపేట ఎత్తిపోతల పథకాన్ని పున:ప్రారంభించి స్విచ్ ఆన్ చేసి సాగు నీరును విడిచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. గడచిన ఐదేళ్లుగా లిఫ్ట్ ఇరిగేషన్ మూలకు చేరినప్పటికీ అప్పటి వైసిపి ప్రభుత్వం పట్టించుకోలేదని, టిడిపి అధికారంలోకి రాగానే మరమ్మతులు చేయించి రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేశామని తెలిపారు. కార్యక్రమంలో బొడ్డేపల్లి గౌరీపతిరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు నూక రాజు, సువ్వారి ఢిల్లేశ్వరరావు, తమ్మినేని అమర్నాథ్, బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ, ఇరిగేషన్ డిఇఇ పద్మజ, ఎఇ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ఒబిసి సాధనకు కృషి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఒబిసి సాధనే లక్ష్యంగా ఈనెల 9న బయలుదేరి 12 వరకు ఢిల్లీలో కేంద్రమంత్రులను కలిసేందుకు తరలి రావాలని శిష్టకరణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోలు మహంతి ఉమా మహేశ్వరరావు పిలుపునిచ్చారు. బుధవారం నగరంలోని ప్రైవేట్ కళ్యాణ మండపంలో శిష్ట కరణ ఒబిసి సాధన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దల సమైక్యంగా ఒబిసి సాధనకు కృషి చేసేందుకు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని ఆయన కోరారు. అఖిలభారత శిష్టకరణ సంఘం జాతీయ కార్యదర్శి శ్రీనివాస్



మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

పట్నాయక్, జిల్లా అధ్యక్షులు డబ్బీరు శ్రీనివాసరావు (వాసు), విశాఖ జిల్లా అధ్యక్షులు గొడవ ప్రభాకర్ దాస్, బద్రి మహంతి వెంకటరావు, సత్య ప్రసాద్, ఎస్‌విడి మురళి, ఆర్‌విఎస్ శర్మ, పట్టణ అధ్యక్షులు బెహరా రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ ఇస్తున్న డైరెక్టర్ నాగేశ్వరరావు

'ఐతమ్' విద్యార్థులకు శిక్షణ

టెక్కలి రూరల్: టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ ఇంజినీరింగ్ కళశాల బిటెక్ మెకానికల్ తృతీయ ఏడాదికి చెందిన 105 మంది విద్యార్థులకు 'మెకానికల్ కాంపొ నెంట్స్ డ్రాఫ్టింగ్ బై ఆటో కాడ్' అనే అంశంపై ఎపిస్కిల్ డెవలప్‌మెంట్‌పై బుధవారం శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ శిక్షణ ఆరు రోజుల పాటు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఎక్స్పోజర్స్ ఆటో కాడ్ టు క్రియేట్ 2డి డ్రాయింగ్ యూజింగ్ బేసిక్ డ్రాయింగ్ కామెంట్స్ ఎక్స్పోజర్స్ క్రియేట్ 2డి డ్రాయింగ్స్ విత్ డైమెన్షన్స్ యూజింగ్ అడ్వాన్స్ అండ్ ఎడిటింగ్ కమాండ్స్, యూజ్ ప్లాట్ కంట్రోల్ కమేండ్స్ ఫర్ క్రియేటెడ్ ఆటో కాడ్ డ్రాయింగ్స్ వంటి అంశాల్లో శిక్షణ ఇవ్వనున్నట్టు చెప్పారు. ఎపిఎస్ఎస్‌డిసి ట్రైనర్లుగా కె.ప్రసన్నలక్ష్మి, డి.రాంబాబులు వ్యవహరిస్తుండగా, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, ఎపిఎస్ఎస్‌డిసి స్పాక్ డాక్టర్ బి.రామారావు, హెచ్ఒడి డాక్టర్ పి.శ్రీహరి, కోర్సు కో-ఆర్డినేటర్లుగా సాగర్ ఎండ, ఎ.సతీష్ కుమార్, బి.అనూషలు పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు.



లోకేష్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సాయిబాబు

లోకేష్‌ని కలిసిన సాయిబాబు

ప్రజాశక్తి- టెక్కలి

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని జనతా యువమోర్చా రాష్ట్ర నాయకులు సిగిలిపల్లి సాయిబాబు బుధవారం ఆమరావతిలో కలిసారు. ఈ మేరకు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. జిల్లాలో విద్యావ్యవస్థలను పటిష్టం చేయాల్సి ఉందని అన్నారు. విద్యారంగంలోని వివిధ పాఠశాలల్లో ఉన్న వ్యత్యాసాలను సరిచేయాలని కోరారు. కెజిబివిపై ప్రత్యేక దృష్టిసారించాలని విన్నవించారు. వీటిపై లోకేష్ సానుకూలంగా స్పందించారని సాయిబాబు తెలిపారు.



మాట్లాడుతున్న తహశీల్దార్ అప్పలరాజు

ఈ-పంట నమోదు వేగవంతం

కోటబొమ్మాళి: మండలంలో కౌలు రైతులందరికీ కౌలు గుర్తింపు కార్డులను అందజేయాలని తహశీల్దార్ బి.అప్పలరాజు అన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో ఈ-పంట నమోదుపై రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులతో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కౌలు రైతులు గుర్తింపు కార్డు పొందడం ద్వారా ప్రభత్వం కల్పిస్తున్న అన్ని రకాల సదుపాయాలు, రాయితీలు పొందవచ్చునన్నారు. 2024 ఖరీపు ఈ పంట సెప్టెంబరు 15లోగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మండల ఎఒ ఎస్.గోవిందరావు, అగ్రికల్చర్ అధికారి కె.సునీత పాల్గొన్నారు.



బయోడేటాను అందజేస్తున్న ప్రసాదరావు

బయోడేటా అందజేత

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

విశ్రాంత డిఎస్‌పి ఎం.ప్రసాదరావు జనసేన సభ్యత్వం తీసుకున్నారు. ఈ మేరకు స్థానిక జనసేన కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజును బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ప్రసాదరావు బయోడేటాను అందజేశారు. అనంతరం ప్రసాదరావును దాసరి రాజు దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర జాయింట్ సెక్రటర్ తిప్పని దుర్యోధన, మత్స్యకార కార్యదర్శి హరిబెహరా, మెంబర్ దివాకర్ పాల్గొన్నారు.



బీరువా అందజేస్తున్న విద్యార్థినులు

పాఠశాలకు బీరువా వితరణ

నౌపడ: సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల పదో తరగతి ఉత్తీర్ణులై ట్రిపుల్ ఐటిలో విద్యార్థులు సీట్లు సాధించారు. దీంతో విద్యార్థులు బుధవారం పాఠశాలకు బీరువా వితరణగా అందజేశారు. విద్యార్థినులు అప్పిని కీర్తన, వాడరేవు భూమిక, కింజరాపు సాత్విక, అలజంగి షణ్ముఖప్రియలు కలిసి రూ.10 వేలు విలువచేసే బీరువాను హెచ్‌ఎం కోత చైతన్యకు అందజేశారు. పూర్వ విద్యార్థులు తాను చదువుకున్న పాఠశాలకు సాయం చేయాలనే గొప్ప సాంప్రదాయానికి నాంది పలికారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, ఆదికేశవరెడ్డి, తిరుపతిరావు పాల్గొన్నారు.



పనులు పరిశీలిస్తున్న జెఇ శంకరరావు

కాలువల మరమ్మతులు ప్రారంభం

బూర్జ: సాగునీటి కాలువల మరమ్మతు పనులను బుధవారం ప్రారంభించినట్లు ఇరిగేషన్ జెఇ శంకరరావు తెలిపారు. మండలంలోని దేశాయ్ ఛానల్, గజల గెడ్డ, సింగిడి గెడ్డ, ఒనిగెడ్డ ఎర్త్ వర్క్సకు నాగవలి నదిలో ఏడు పనులకు ఒక్కొక్క పనికి రూ.లక్షా 50వేలు చొప్పున సుమారు రూ.15 లక్షలతో పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఎర్త్ పనుల ద్వారా సాగునీటి కాలువల్లో పేరుకుపోయిన పూడికలు, జంగిల్ క్లియరెన్స్ వంటి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పనులవలన వ్యవసాయ భూములకు అవసరమైన సాగునీటిని అందించేందుకు వీలుంటుందన్నారు.

గురువు కుటుంబానికి పరామర్శ

వజ్రపుకొత్తూరు: 35 ఏళ్ల కిందట తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువు కోట రామారావు ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు కోటబొమ్మాళి మండలం రాయపాడు వెళ్లి అతని కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు. 1989లో గోవిందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండితుడుగా రామారావు పనిచేశారు. 1989-90 పూర్వ విద్యార్థులు మద్దుల హరిణరాయణ, కీలు లోకనాథం, సరిత, మోహన్, ద్రౌపది, గణపతి, సుందరరావు, నిర్మల పాల్గొన్నారు.

శివాజీని కలిసిన నాయకులు

పలాస: స్థానిక టిడిపి కార్యాలయంలో మాజీ మంత్రి గౌతు శివాజీను జీడి వ్యాపారులు, టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. గౌతు శివాజీ అమెరికా పర్యటన దిగ్విజయంగా పూర్తి చేసుకొని తిరిగి వచ్చిన సందర్భంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రైస్ మిల్లుల సంఘం మాజీ జిల్లా కార్యదర్శి శాసనపురి మురళీకృష్ణ, టిడిపి వాణిజ్య విభాగం జిల్లా నాయకులు టంకాల రవి శంకర్ గుప్తా, మాజీ కౌన్సిలర్ పైల చక్రధర్ పాల్గొన్నారు.